
సభ్యులు ఒకే నియోజకవర్గంనుంచి తిరిగి పోటీ చేయడం నేటి పోలింగ్‌లో ఒక విశేషం.

పశ్చిమ బెంగాల్‌లో ఉప ఎన్నికలు

కలకత్తా ఫిబ్రవరి 24— పశ్చిమ బెంగాల్ అసెంబ్లీకి బెలాషియా, గైఘాటా చిన్సురా నియోజకవర్గాలనుంచి ఉపఎన్నికల సందర్భంలో నేడు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది ఉదయం పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది

గైఘాటా నుంచి సోషలిస్టు పార్టీ అభ్యర్థి పోటీలోని ఉపసంహరించుకున్నట్టు వార్త చేరింది

మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఉప ఎన్నికలు

లోవాలి ఫిబ్రవరి 24— మధ్యప్రదేశ్ అసెంబ్లీలోని మూడు నియోజకవర్గాలకు, కాంగ్రెస్ లోక్‌సభ నియోజకవర్గానికి నేడు ఉపఎన్నిక సందర్భంలో పోలింగ్ జరిగింది.

ఉదయం పోలింగ్ చురుకుగా సాగినట్టు ఇక్కడికి వార్తలు చేరాయి.

గోవా అసెంబ్లీ ఉప ఎన్నిక

పనాజీ, ఫిబ్రవరి 24— గోవా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నేడు ఉపఎన్నిక సందర్భంలో మధ్యాహ్నానికి సుమారు 30 శాతంమంది ఓటింగ్‌లో పాల్గొన్నారు

మాజీ ముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బాండోడ్కర్ మృతి కారణంగా ఈ ఉపఎన్నిక జరిగింది.

కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీ

మద్రాసు కంపెనీకి కేంద్రం అనుమతి

హైదరాబాద్ ఫిబ్రవరి 24— కాకినాడ వద్ద ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి మద్రాసు సంస్థకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది

ఈ ఫ్యాక్టరీలో అన్ని తరగతులవారికి మొత్తం సుమారు 800 మందికి ఉపాధి కల్పిస్తుంది. సంవత్సరానికి 2.29 000 టన్నుల నత్రజని. పొస్పరిక 205 81000 టన్నులు, పొటాషియం 20 60700 టన్నులు ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అవుతుందని భావిస్తున్నారు.

యానాం, ఫిబ్రవరి 24—పుదుచ్చేరి శాసనసభకు పోలింగ్ నేటి ఉదయం ప్రారంభమైంది

మొత్తం ఏడు బూత్స్ పున్నాయి పోలింగ్ ఎంతవరకు చురుకుగా జరుగుతున్నది. ప్రశాంతంగా పోలింగ్ జరుగుతున్నది.

మార్చిలోగా చేనేత రిబేట్ బకాయి కోటిరూపాయల చెల్లింపు: ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24— చేనేత కార్మికులకు రిబేటు ద్వారా ఇవ్వవలసిన బకాయి కోటి రూపాయలు ఈ ఏడాది మార్చి మాసాంతంలోగా చెల్లింపబడనున్నట్టు ముఖ్యమంత్రి నేటి సాయంత్రం ప్రకటించారు

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో హైదరాబాద్ చేనేత కార్మికుల కేంద్ర సహకార సంఘం రజతోత్సవాల సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్

రాజమండ్రిలో బొగ్గు కొరత

ఫౌండ్రీలను మూసివేసే ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి ఫిబ్రవరి 24 — సత్వరంగా హార్డ్‌కోక్ (కోకోబొగ్గు) సరఫరా కాకపోతే పట్టణంలోని 15 కాస్ట్ ఐరన్ ఫౌండ్రీ యూనిట్లు పూర్తిగా మూతబడి, అందులో పనిచేసే సుమారు 500 మంది పనివారలకు జీవనోపాధి అధారపడి ట్రాన్స్ అల్యూమినియం ఎర్రశుంఠలోని ఫౌండ్రీలలో పనిచేసే మరికొందరు వందలకొద్దీ ఎగిరిపోయి నిరుద్యోగులుగా రోడ్డుమీద పడవలసి వస్తుందని రాజమండ్రి కాస్ట్ ఐరన్ ఫౌండర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మజ్జి సోమినాయుడు మొన్న తెలియజేశారు.

కోక్ సరఫరా పూర్తిగా నిలిచిపోయిన దనీ, కోక్ బొగ్గు సరఫరాలో జిల్లాకొక సెంట్రాన్ని ఏర్పాటుచేసి అక్కడనుంచి తెచ్చుకొనే ఏర్పాట్లు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ అది కూడా సరిగా అమలుకావటంలేదనీ శ్రీ నాయుడు చెప్పారు.

వైద్య సంఘం

రాజమండ్రి, ఫిబ్రవరి 24 — పట్టణ వైద్య సంఘం సర్వసభ్య సమావేశం మొన్న ఇన్నిసుపేట మునిసిపల్ వైద్యశాలలో జరిగినది. శాసనసభ్యుడు శ్రీ కొంది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు, శ్రీ కాకిమూడు కోటేశ్వరరావు. ఉపాధ్యక్షులు: శ్రీ పి. సీతారామభార్గవ, శ్రీ దాట్ల బలరామరాజు. కార్యదర్శి, శ్రీ పిల్లలమర్రి చింతకుటామయ్య. సహాయ కార్యదర్శులు: శ్రీ ఆర్. సుందరరామయ్య, శ్రీ డి. వీరభద్రాచార్యులు. కోశాధికారి, శ్రీ కె.సి. సుబ్రహ్మణ్యం.

చెళ్ళపిళ్ళ సంస్మరణ

రాజమండ్రి, ఫిబ్రవరి 24 — మొన్న సాహిత్యసదనంలో అవధానా శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి 24వ వర్ధంతి ఇక్కడ జరిగినది. కార్యదర్శి శ్రీ పున్నమరాజు నాగేశ్వరరావు స్వాగతం పలికారు.

పలువురు సర్వశ్రీ మధునావంతుల సత్యనారాయణశాస్త్రి, హెచ్చర్ల రామకృష్ణయ్య ఎత్తులు, క్రొవ్విడి లింగరాజు, పోలుకొలాని సూర్యనారాయణమూర్తి, ఘాళిపాల శ్రీరామమూర్తి, మల్లంపల్లి శరభేశ్వరశర్మ ప్రభృతులు ప్రసంగించారు.

చెళ్ళపిళ్ళవారి అవార్డు వీరాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నెలకొల్పవలెనని కోరుతు పలువురు ఎకగ్రీవంగా తీర్మానించారు.

సాహిత్యసదనిని పరామర్శ కార్యదర్శి శ్రీ సన్నిధానం నరసింహశర్మ వందన సమర్పణం చేశారు.

భారత-చైనా మిత్రమండలి

తూర్పుగోదావరి జిల్లా సభ

రాజమండ్రి, ఫిబ్రవరి 24 — తూర్పు గోదావరి జిల్లా భారత-చైనా మిత్రమండలి సమావేశం ఇటీవల నారంపేటలో జరిగింది. శ్రీ రవణం శ్రీరాములు అధ్యక్షత వహించారు.

భారత, చైనాల మధ్య స్నేహ సంబంధాలు ఏర్పడవలసిన అవసరతను వివరిస్తూ శ్రీయుతులు ఎం. పోలారి, ఆర్. ఎస్. పల్లా, కొమ్మనుందిర్, డాక్టర్ కె ఎన్. రావు, ఎలూరి సూర్యారావు, వీరం రామస్వామి, వీరభద్రరావు నాయుడు ప్రసంగించారు.

ఏప్రిల్‌లో జిల్లా స్థాయి పదవ్ నిర్వహించడానికి శ్రీ రవణం శ్రీరాముల అధ్యక్షులుగా, శ్రీ ఆర్. ఎం. పల్లా, శ్రీ కాశా జనార్దనరావు ఉపాధ్యక్షులుగా, డాక్టర్ కాశా నారాయణరావు. ఎలూరి సూర్యారావు, ఎం. పోలారి కార్యదర్శులుగా, శ్రీ వీరం రామస్వామి కోశాధికారి. మరి 17 గురు సభ్యులుగా ఆహ్వాన సంఘం ఏర్పాటుకుంది.

పట్టణ సంఘం

భారత-చైనా మిత్రమండలి రాజమండ్రి పట్టణ కమిటీ అధ్యక్షులు: ఎలూరి సూర్యారావు. ఉపాధ్యక్షులు: కె శ్రీరాములుశెట్టి, ప్రధాన కార్యదర్శి: ఎస్ ఆర్. గాజుల. సహాయకార్యదర్శి: డి. వి రావు. కోశాధికారి: బాబు వింహాలయం. మరి సలహాదారు సభ్యులు.

రాజమండ్రిలో పాటల పోటీలు

రాజమండ్రి, ఫిబ్రవరి 24 — స్థానిక "కళాసారథి" ఆధ్వర్యాన ఇటీవల లలిత సంగీతం హిందీ తెలుగు సినిమాపాటలు ఏకపాత్రాభినయ పోటీలు హిందూసమాజం "అంధ్రవిశ్వ" న్యాసాని పబ్బారావుపంతులు ఆడిటోరియంలో జరిగాయి.

ప్రారంభోత్సవం సభకు, మునిసిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ శ్రీ పోతుల పీర భద్రరావు అధ్యక్షత వహించారు. "సమాచార" సంపాదకులు శ్రీ గంధం సీతారామాంజనేయులు సభను ప్రారంభించారు. శ్రీ కె. ఎం. గోపాలకృష్ణ స్వాగతం పలికారు. "కళాసారథి" అధ్యక్షులు శ్రీ రవణం శ్రీరాములు తమ సంస్థ కార్యక్రమాలను వివరించారు. శ్రీ అల్లూ రాజ్యంరావు మాట్లాడారు.

సహాయతి ప్రధానోత్సవం సభకు శ్రీ రవణం శ్రీరాములు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు డాక్టరు వి సీతారామభార్గవ, మిషాలి సత్యనారాయణరెడ్డి, నారీ కేదారీశ్వరుడు, పి. వి వీరాచార్యులు సభలో ప్రసంగించారు.

శ్రీ వి. రామచంద్రరావు

మృతికి శోభన్‌బాబు సంతాపం

రాజమండ్రి ఫిబ్రవరి 24 — ప్రముఖ చలనచిత్ర దర్శకులు శ్రీ వి రామచంద్రరావు స్మృతికి శోభన్ ఆర్ట్స్ సంస్థ తరఫున చలనచిత్రనటుడు శ్రీ శోభన్‌బాబు విడిదివద్దనున్న ఈ కింది సంతాప ప్రకటన చేశారు:

"కీర్తిశేషులు శ్రీ వి. రామచంద్రరావు నాకు హితవాంఛకులు మిత్రులు. శ్రేయోభిలాషులు. అదున దాలా సహృదయులు, కార్యదీక్షా విరాడంబరులు. సాంఘిక నైపుణ్యం వారి విజయానికి ముఖ్యకారణం. ఆయన మృతి నా అందరికీ తీరనిలోటు."

యాదగిరి నృసింహస్వామి

బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 24 — నల్లగొండజిల్లా మిర్యాలగూడ తాలూకా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల ఆదివారం తేదీవరకు పెద్ద ఎత్తున జరిగుతున్నాయి.

వచ్చే నెల రెండవ శుక్రవారోత్సవం. మూడవ తేదీన రథోత్సవం జరుగుతాయి. వీటికి పలువురు ప్రముఖులు హాజరవుతారు.

'పద్మశ్రీ' ఘంటసాల మృతికి సంతాపాలు

విజయపురి ఫిబ్రవరి 24 — స్థానిక జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి శివశంకరం అధ్యక్షతన హిల్ కాలనీలో ఘంటసాల స్మారక సభ జరిగినది. శ్రీ టి నరసింహార్య తదితరులు మాట్లాడారు.

పెదాపురం

పెద్దాపురం, ఫిబ్రవరి 24 — "పద్మశ్రీ" ఘంటసాల వెంకటేశ్వరరావు స్మృతికి చిహ్నంగా ఇక్కడి మహారాణి కళాశాలను మూసివేశారు. సాయంత్రం కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ విమిష కవి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సంతాప సభలో పలువురు శ్రీ ఘంటసాల దివ్యస్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు.

నెల్లూరు

నెల్లూరు, ఫిబ్రవరి 24 — స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కల్చరల్ అసోసియేషన్ సభ్యులు సమావేశమై "పద్మశ్రీ" ఘంటసాల వెంకటేశ్వరరావు స్మృతికి సంతాపాన్ని వెలిబుచ్చి ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు.

"పద్మశ్రీ" నందమూరి ఆర్ట్ అసోసియేషన్ వారు కూడా తమ ప్రగాఢమైన సంతాపాన్ని వెలిబుచ్చారు.

రాజమండ్రి

రాజమండ్రి ఫిబ్రవరి 24 — స్థానిక శ్రీ విజయశంకర సంగీత కళాశాల ఆధ్వర్యంలో, విద్యార్థులు నిర్వహించిన ఘంటసాల స్మృతికి తమ సంతాపాన్ని తెలియజేస్తూ కళాశాల వ్యవస్థాపకులు శ్రీ నార్ని కేదారీశ్వరుడు అధ్యక్షతన కళాశాలలో సభ జరిగింది.

పరంగల్లు

వరంగల్లు, ఫిబ్రవరి 24 — ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం తెలంగాణా జోన్ ఉపాధ్యక్షులు శ్రీ దివ్వెల హనుమంతరావు శ్రీ ఘంటసాల ఆకస్మిక మృతిపట్ల సంతాపాన్ని ప్రకటించారు.

మధిర

మధిర, ఫిబ్రవరి 24 — ఖమ్మం జిల్లా మధిర ఎ.ఎన్.ఆర్. కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. హనుమంతరావు శ్రీ ఘంటసాల మృతికి సంతాపాన్ని వెలిబుచ్చారు.

కందుకూరు

కందుకూరు, ఫిబ్రవరి 24 — ప్రకాశం జిల్లా కందుకూరు శ్రీ వెంకటేశ్వర థియేటర్‌లో ఎ. ఎన్. ఆర్. అభిమాన సంఘం సభ్యులు శ్రీ అనంత పద్మనాభరావు అధ్యక్షతన సంతాపసభ జరిగింది. సభలో ఎన్. టి. ఆర్. అభిమానసంఘం సభ్యులు కూడా పాల్గొన్నారు.

యర్రగొండపాలెం

యర్రగొండపాలెం, ఫిబ్రవరి 24 — ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అసోసియేట్ ఇన్ చార్జి శ్రీ హెచ్. శ్రీనివాసరావు శ్రీ ఘంటసాల మృతికి సంతాపాన్ని వెలిబుచ్చారు.

కావలి

కావలి ఫిబ్రవరి 24 — నెల్లూరు జిల్లా కావలిలో అక్కినేని నాగేశ్వరరావు పాలక్యృతిక సంఘంవారు శ్రీ ఘంటసాల మృతికి తమ ప్రగాఢమైన సంతాపాన్ని వెలిబుచ్చారు.

రాజమండ్రి

రాజమండ్రి, ఫిబ్రవరి 24 — గురుజీ గోల్వాల్కర్ ఉపన్యాసాల అనువాదాలతో శ్రీ కొత్తపల్లి తనక్యాంత్రప్రసాద్ రూపొందిన "పాంచజన్యం" (గ్రంథాని మొన్న ఇక్కడ విశ్వహిందూ పరిషత్ జరిగిన సభలో సాహిత్య గౌతమి అధ్యక్షులు శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి ఆవిష్కరించారు.

సభకు ప్రముఖ రచయిత శ్రీ ఆర్. ఎం. జిల్లా అధ్యక్షతవహిస్తూ, గురుజీ సేవలను వివరించారు. శ్రీ విల్లా రామారావు ఆంధ్ర యూనివర్సిటీ సెనెట్ సభ్యుడు శ్రీ పసుమర్తి సూర్యనారాయణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు తొలుత శ్రీ చేబియ్యం వెంకట్రామయ్య స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రికి

కర్నూలులో స్వాగత సన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు ఫిబ్రవరి 24 — ముఖ్యమంత్రి ఈ నెల 26వ తేదిన కర్నూలు రానున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్వాగతానికి సన్నాహాలు చేస్తున్నారు.

ప్రభుత్వ అతిథిగృహంవద్ద ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం చెప్పడానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం. సుబ్బారెడ్డి, శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి, శ్రీ కె హనుమన్న, శ్రీ టి.హోన్‌బాబ్ ప్రభృతులు సన్నాహాలుచేస్తున్నారు.

నేత్ర వైద్య శిబిరం

లయన్స్‌క్లబ్ కర్నూలు. కవిగిరిలో నేత్ర వైద్యశిబిరాన్ని నెలకొల్పగా, ఈ వారంలో 2500 మంది రోగులకు చికిత్స జరిగింది. డాక్టరు బాలకృష్ణమూర్తి 150 ఆపరేషన్లు చేశారు.

హోటారు పర్చర్స్ యూనియన్ ఆఫీసు

ప్రారంభం

కర్నూలు పట్టణం హోటారు పర్చర్స్ యూనియన్ ఆఫీసు నవనాథ్ ఇటీ ఎల ఇక్కడి ప్రారంభోత్సవం జరిగింది ప్రారంభోత్సవ సభకు శ్రీ చుంకన్న అధ్యక్షత వహించారు.

కృష్ణాజిల్లా ఉంగుటూరులో గ్రామీణ విద్యుదీకరణకు ప్రారంభోత్సవం సందర్భంలో మంత్రులు శ్రీ చేనుమోలు వెంకటరావు, శ్రీ రాజారామ్

ప్రకాశం, నల్గొండ జిల్లాల గ్రామాలకు మంచినీటి సప్లయి

పైలట్ పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయం

ఒడిస్సాలో, ఫిబ్రవరి 24 — ప్రకాశం నల్గొండ జిల్లాలలో కొన్ని గ్రామాలకు నాగార్జునసాగర్ కాల్వలమంచి గాని, ఇతర వనరులమంచిగాని మంచినీరు సప్లయి చేయడానికి నాలుగైదు రూపాయలు వ్యయంకాగల పైలట్ పథకం అమలుజరపడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర కాంగ్రెసు అడహాక్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య గత పోయినారంగాడు ఇక్కడి తెలియజేశారు. వైద్య, ఆరోగ్య శాఖ దైరెక్టరు తనకు ఈ విషయం తెలియజేసినట్లు ఆయన చెప్పారు.

ఆ జిల్లాలలో అటువంటి గ్రామాలన్నింటికి నాగార్జునసాగర్ మంచి మంచినీరు సప్లయిచేయడానికి ఒక సమగ్ర పథకానికి సుమారు 10 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అధికారులు అంచనావేస్తున్నట్లు శ్రీ ప్రగడ కోటయ్య విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

అమలాపురంలో "పాంచజన్యం" గ్రంథావిష్కరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, ఫిబ్రవరి 24 — స్థానిక కళాశాల ఆవరణంలో ప్రముఖ వైద్యులు శ్రీ కాంగ్రేగుల సూర్యనారాయణ అధ్యక్షతన శ్రీ గురూజీ "పాంచజన్యం" గ్రంథాన్ని మొన్న శ్రీ వింజమూరి సూర్యనారాయణశాస్త్రి ఆవిష్కరించారు

శ్రీ వారణాసి సత్యనారాయణమూర్తి, శ్రీ దావలి సుబ్రహ్మణ్యశాస్త్రులు గ్రంథాన్ని గురించి ప్రసంగించారు శ్రీ విష్ణుల రామదాసు గీతంపాడారు. శ్రీ ఎస్ ఎం ఎ. ఆర్ జి. కృష్ణస్వామి కూడా మాట్లాడిన పిదప శ్రీ కె ఆర్. మోహన్ వందనసమర్పణతో సభ జయప్రదంగా ముగిసినది.

రాజమండ్రి

రాజమండ్రి, ఫిబ్రవరి 24 — గురుజీ గోల్వాల్కర్ ఉపన్యాసాల అనువాదాలతో శ్రీ కొత్తపల్లి తనక్యాంత్రప్రసాద్ రూపొందిన "పాంచజన్యం" (గ్రంథాని మొన్న ఇక్కడ విశ్వహిందూ పరిషత్‌లో జరిగిన సభలో సాహిత్య గౌతమి అధ్యక్షులు శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి ఆవిష్కరించారు.

సభకు ప్రముఖ రచయిత శ్రీ ఆర్. ఎం. జిల్లా అధ్యక్షతవహిస్తూ, గురుజీ సేవలను వివరించారు. శ్రీ విల్లా రామారావు ఆంధ్ర యూనివర్సిటీ సెనెట్ సభ్యుడు శ్రీ పసుమర్తి సూర్యనారాయణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు తొలుత శ్రీ చేబియ్యం వెంకట్రామయ్య స్వాగతం పలికారు.

యాదవ సంఘం

పెద్దాపురం, ఫిబ్రవరి 24 — తూర్పు గోదావరి జిల్లా సామర్లకోటలో మొన్న జరిగిన యాదవ సంఘ సమావేశంలో ఈ కింది నూతన కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ ఇసరపు పెదబాబ్బారావు, కార్యదర్శి: శ్రీ పాతరపల్లి సూరబాబు కోశాధికారి: శ్రీ వాతరపల్లి పెదబాబ్బన్న.

"సంపన్నులు మునిసిపాలిటీలకు పన్నులు చెల్లించాలి"

మంత్రి శ్రీ సుబ్బారాయుడు ఆజ్ఞప్తి

ఓబాలపట్టణం, ఫిబ్రవరి 24 — పట్టణాలకు ఇతోధిక పౌకర్యాలు కల్పించాలని కోరే ముందు పన్నులు చెల్లించవలసిందిగా పంచాయతీలకు రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ సుబ్బారాయుడు విజ్ఞప్తి చేశారు.

ఆయన నిన్న ఇక్కడ యునిసిపల్ మార్కెట్టును ప్రారంభించి చేస్తూ, పంచాయతీలు తమ గృహాలను ఎక్కువకి అద్దెలకు యిస్తూ ఇళ్ళపై ఆదాయం లక్ష్యించ వస్తున్నట్టు అంచనాలు వేయకుండా పన్నులు చెల్లించటంలో మునిసిపాలిటీలను మోసం చేస్తున్నారని అన్నారు.

మునిసిపాలిటీల పట్ల ప్రజలలో వ్యత్యాసాలను త్వరలో తొలగించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

విశాఖలో కాంగ్రెసు భవనానికి మంత్రి శ్రీ భాట్టం విరాళం

ఓబాలపట్టణం, ఫిబ్రవరి 24 విశాఖపట్టణంలో కాంగ్రెసు భవనాన్ని నిర్మించే నిమిత్తం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, ఆయన సతీమణి విరాళంగా ముఖ్యమంత్రికి నిన్న 25 వేల రూపాయల చెక్కు అందజేశారు.

పింటింగ్ ప్రెస్సును నిర్మించి శ్రీ భాట్టం విరాళం ఇచ్చారు.

భవన నిర్మాణంకోసం ఏర్పాటుచేసిన ట్రస్టుకు చైర్మన్ అయిన శ్రీ జి. వి. రమణకు చెక్కు అందజేశారు.

హత్యానేరంలో ఇరువురికి యావజ్జీవ శిక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, ఫిబ్రవరి 24 — జిల్లా పెదనందిపాడు శ్రీ ఆర్. సత్యేశన్ అడ్డంకి తాలూకా వెలవర్తికి చెందిన నగరాల బ్రహ్మయ్య, అంజనేయులు అనువారికి, బలభద్రుడు, వారాయణమ్మ అనే ఆమెను తంపరనని నేరానికి యావజ్జీవ కారాగారశిక్ష. మరి ఆయిదు సంవత్సరాల కారాగార శిక్ష విధించారు.

ముద్దాయిలు కనగాల బ్రహ్మయ్య, అంజనేయులు, వారాయణమ్మకు, అన్నదమ్ముల బిడ్డలు, వారికి ఆస్తి సంబంధమైన తగాదా వచ్చినది

నారాయణమ్మ కడచిన ఏప్రిల్ 16వ తేదీన తన పొలం సర్వే నెంబర్లకొరకు పెంపరాల గ్రామానికి వెళ్ళి వస్తుండగా ముద్దాయిలు ఆమెను కొట్టి చంపివేశారు.

ఎదిరోజుల పిదప అదింకి పోలీసు ఘటనాక అని చెప్పుతూ నారాయణమ్మ శవం కనబడినది

కైగ్రేస్ ప్రారంభించిన ఈ కేసును దర్యాప్తు చేశారు

ప్రాసిక్యూషన్ శ్రీ ఎస్. దశరథరామిరెడ్డి నిర్వహించారు

ఆకాశవాణి

మంగళవారం, ఫిబ్రవరి 26

విజయవాడ

ఉ॥ 7-15 పదుకై మజీతయ్యలో 8-20 కె మహాత్మ్యాకర్యః వయోలిన్ మా॥ 1-30 పరిశావాణి: గిట్టిరం-దాల్చిన్‌లలో పిట్టపైన అంశాలు. రవన కె వెంకటరావు సా॥ 6-20 లలితసంగీతం 6-30 ఫరాన కాలక్షేపం 7-45 యువవాణి 8-00 లాలసా నాటిక: రిదను: ఏలకా గణనపాత్రు 8-35 పార్లమెంటులో నేడు 9-15 స్పాటిఫైట్

హైదరాబాద్ - ఎ

ఉ॥ 7-15 పల్లకోస్వుల అంబని 7-45 చిత్రసీమ మా॥ 11-45 ఉన్నతపాఠశాలలకు: చంద్రమండల యాత్ర. రూపకం: రవన: సూర్యకాంత 12-05 చిత్తూర్ షణ్ముఖ్యాన్ కె 1-10 చిత్రసీమ సా॥ 7-15 కింకర పాల ఉత్పత్తి సంపాలు: డాక్టర్ వి ఎ. షాకాతో ఎరితయం 7-45 కవితాప్రపంచం: జ్యోత్కర్షయి వైవి సూర్యనారాయణ శంకరయ్య 8-30 ఎ. కె. వి. సిటరాజన్: కారినెట్ 10-00 నేతి శ్రీరామకర్మ. పి. రామారావు మృదంగం

హైదరాబాద్-బి

ఉ॥ 7-05 లలితసంగీతం: కె ఉర్దూ దేశియల్ 7-30 ముకాముబి 7 60 ఏద్యార్థి లోకం 8-25 చిత్రసీమ సా॥ 5-10 కథ, బృందం 6-15 చిత్రసీమ 6-10 రింగులతెర 7-30 శ్రీకాళి కం

మద్రాసు - ఎ

ఉ॥ 6-35 బాలసంగీతం ఆర్. రాజలక్ష్మి జయలక్ష్మి 7-45 ఎస్ వి. సిటరాజన్: వేణువు మా॥ 12-04 ఎస్. జానకి-సందర్శ్ 12-30 ఎకవి వి లక్ష్మినరసి. హ ఆయ్యర్: నాదస్వరం సా॥ 5-04 పి ఎస్. రాజలక్ష్మి 9-30 పంక్షి ఏ శబ్ద చిత్రం (తమిళం) 10-30 ఎన్నాలాల్ ఘోష్: వేణువు

మద్రాసు - బి

సా॥ 6-30 వ్యవస్థకవరియం బజాను వెంకటరమణయ్య 8-15 పాశ్చాత్యసంగీతం 9-30 ఆంగ్లంలో చర్చ.

ప్రకాశంజిల్లా గ్రామంలో చేనేత కార్మికుల గృహాలపై దాడి

శ్రీ ప్రగడ కోటయ్య పెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 24 — ప్రకాశం జిల్లా, ఈపూడిపాలెంకు చెందిన ఎమ్మెల్యేకుని పేటలోని చేనేత పనివారల గృహాలపై దాదాపు 60 మంది ఎరుకుల కులానికి చెందిన మోతమేస్త్రీలు దాడిజరిపి, దోచుకున్నట్టు ఎ. పి. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య మొన్న ఇక్కడ విలేకరులతో చెప్పారు.

ఎమ్మెల్యేకుని పేటను సందర్శించి వచ్చిన శ్రీ కోటయ్య, ఫిబ్రవరి 19 న జరిగిన ఈ దాడిలో 17 ఇండ్లు దోచుకున్నారని, చేనేత కార్మికులపై ఈ కేసు మొదలే సమారణాయుధాలతో దాడి చేశారని చెప్పడం దాడి.

దోపిడీదారులు చేనేత కార్మికుల పరికరాలను ధ్వంసంచేసి, దాదాపు పదివేల రూపాయల విలువచేసే వస్త్రాలను నగదును, నూలును దోచుకొనడమేగా, నాశనంచేయడమేగా చేశారని ఆయన చెప్పారు

దాడికి గురయినవారికి ప్రభుత్వం సహాయంచేసి, ముందు ముందు ఇటువంటి సంఘటనలు జరుగకుండా చూడాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఆలమూరు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

ఆలమూరు, ఫిబ్రవరి 24 — తూర్పు గోదావరి జిల్లా ఆలమూరులోని హారింగ్టన్ జిల్లా పరిషత్తు హైస్కూల్ వార్షికోత్సవాలు రెండురోజులపాటు వారగాల అవరణలో జరిగాయి. సభలో జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎమ్. వి పి. వి కె సత్యనారాయణరావు చిత్రాన్ని ఆయన గౌరవార్థం ఆలంకరించారు.

సభకు తొలిరోజున వెంకటేశ్వర ఆయుర్వేద వైద్యం యజమాని శ్రీ ద్విభాష్యం వెంకట సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సర్ శంకరాచార్య జనార్దనశాస్త్రి, వారణాశి రాజేశ్వరశాస్త్రి, కర్రా చంద్రశేఖరశాస్త్రి ఉపన్యసించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. వి. రామారావు వివేదికను సమర్పించారు

రెండవరోజు సభకు ఆలమూరు పంచాయతీ సర్పంచ్ శ్రీ ఉప్పెర్ల లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. మహారాణి కాలేజి లెక్చరరు శ్రీ పి. శేషగిరిరావు ఉపన్యసించారు.

రెండు రోజులు సాంస్కృతిక ప్రదర్శనల పిదప శ్రీ కాశీపూడి సూర్యనారాయణ వందన సమర్పణం చేశారు.

కరవదిలో నాటికల పోటీలు

కరవది, ఫిబ్రవరి 24 — ప్రకాశం జిల్లా కరవదిలో ప్రకాశం నాటక కళాపరిషత్తు తృతీయ ఆంధ్రప్రదేశ్ నాటికల పోటీలను ఫిబ్రవరి 26 నుండి రెండవవారంలో జరుపుతారు దరఖాస్తులు చేరవలసిన చివరితేది వచ్చే నెల 20

వివరాలకు శ్రీ సి. కోటేశ్వరరావు కార్యదర్శి ప్రకాశం నాటక కళాపరిషత్తు కరవది ఒంగోలు కాలూకా. ప్రకాశం జిల్లా" చిరునామాకు వ్రాయండి.

సూర్యాపేట కాటన్ మిల్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 24 — సూర్యాపేట ఖమ్మం జిల్లా కాటన్ మిల్స్‌లో ఉద్యోగాలను పారితరక్షణ పిలుపునకింద అత్యవసర పరీక్షలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఎరుపుల బ్లాక్ మార్కెట్‌పై విచారణ

శ్రీకాకుళం జిల్లా జై ఆంధ్ర ప్రెంట్ విజ్ఞప్తి

శ్రీకాకుళం, ఫిబ్రవరి 24 — శ్రీకాకుళం జిల్లా జై ఆంధ్ర ప్రెంట్. స్వతంత్ర పార్టీ సమావేశం ఇటీవల ఇక్కడ తల్లాప్రగడ నారాయణ అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు గొతు లత్సన్న, పి. సుబ్బారావు, టి. నారాయణస్వామి, డి. ఈశ్వర సత్యనారాయణ కర్మ ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీ యలమంచిలి శివాజీ, శ్రీ వడ్డి కొటినాథేశ్వరరావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు ఎరుపుల బ్లాక్‌మార్కెట్‌పై విచారణ జరపాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

ఒరిస్సాలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలలో తమ అయిదురోజుల పర్యటన ముగించుకొని శ్రీయుతులు గొతు లత్సన్న, యలమంచిలి శివాజీ ఎస్. పైడితల్లి ఇక్కడికి వచ్చారు.

కందుకూరు కళాశాల స్నాతకోత్సవం

కందుకూరు, ఫిబ్రవరి 24 — ఇటీవల ప్రకాశం జిల్లా కందుకూరులోని ఉన్నతవరపు రామిరెడ్డి ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘానికి ఒంగోలు సి. ఎస్. ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి.రామచంద్రరావు ప్రారంభోత్సవం చేశారు. సభకు ప్రిన్సిపాల్ శ్రీ వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కె. వెంకట నరసయ్య స్వాగతం పలికారు.

వెంకటేశ్వర కళావిద్యాలయం అధిక శాస్త్రవిద్యాలయ డాక్టరు డి. ఎల్. నారాయణ స్నాతకోత్సవంలో విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేశారు.

కార్యదర్శి శ్రీ డి లింగయ్యనాయుడు వందన సమర్పణ చేశారు. శ్రీ కె సుబ్బారావు పర్యవేక్షణలో శ్రీ జె ఏసుదాసు, శ్రీ ప్రసన్నకుమార్ బృందంవారి వినోద, సంగీత ప్రదర్శనలను ఏర్పాటుచేశారు.

నెల్లూరులో బస్సు షెల్టరు నిర్మాణం

నెల్లూరు, ఫిబ్రవరి 24 — స్థానిక ఎన్. టి. ఆర్. కల్చరల్ అసోసియేషన్ వారు నిర్మించిన బస్ షెల్టరుకు కావలసిన సహాయం శ్రీ ఆనం వెంకటరెడ్డి మొన్న ప్రారంభోత్సవం చేశారు.

సభకు శ్రీ బలరామరెడ్డి అధ్యక్షత వహించారు

సభలో కోటిన్ అప్పు అసోసియేషన్ కార్యదర్శి, సంఘ సభ్యులు శ్రీ భాస్కర్. వి స్-ప్రెసిడెంట్ శ్రీ సీతారాంసింగ్ మాట్లాడారు సంస్థ అధ్యక్షులు శ్రీ ఆర్ భీమాజీ సింగ్ కృతజ్ఞతలను తెలిపారు.

ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం వాయిదా

విశాఖపట్నం, ఫిబ్రవరి 24 — ఏ బవరి 27న ఇక్కడ జరుగవలసివున్న ఆంధ్ర గ్రామోద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం ఇక్కడికి మారుగా హైదరాబాద్‌లో మార్చి రెండున జరుగుతుందని సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ తెలియజేశారు.

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

సైజులో మార్పు

పాఠకులకు, ఏజెంట్లకు, మా శ్రేయోభిలాషులకు మనవి

ఇటు తమిళంలోను, అటు హిందీలోను, ఇంకా ఇతర దేశీయ భాషలలో, సచిత్ర వారపత్రికలు అన్నీ, ఒకే సైజులు అంటిపెట్టుకుంటూ, పలు రకాల సైజులలో వెలువడుతూ, పాఠకుల ఆదరాభిమానాలను చూరగొంటున్నాయి.

పత్రికా ప్రపంచం కనీవిని ఎరుగని కాగితపు కొరత సంక్షోభంలో పడిన ఈ సమయంలో, సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు 96 పేజీలతో 80 పైచిలుకే మా వారపత్రికను, ప్రస్తుతం వెలువడుతున్న 1/4 డెమ్మీ సైజులో కాక 1/8 డెమ్మీ సైజులో, మధ్యకుట్టుతో ఆకర్షణీయంగా వెలువరిస్తే సంతోషిస్తామని మనవి చేస్తున్నాము. దేశంలోని ఇతర భాషలలో 1/8 డెమ్మీ సైజులో వెలువడే వారపత్రికలను వారులు విశేషంగా ఆదరిస్తున్నారు. అభిమానిస్తున్నారు. అదేవిధంగా ఇకపై 1/8 డెమ్మీ సైజులో అనేక వ్యాకర్షణలతో వెలువడబోవు ఆంధ్రజ్యోతి పవిత్ర వారపత్రికనుకూడా పాఠకులకు అభిమానించి ఆదరించగలరని ఆశిస్తున్నాము. మా యీ నూతన ప్రయత్నంలో ఏజెంట్లు, ప్రకటనకర్తలు సహకరించగలరని విశ్వసిస్తున్నాము.

తెలుగులో వెలువడుతున్న ప్రముఖ పాత్రికలన్నీ

బాబీ పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతి గెలుపొందగలరు

(58 మొత్తంగిల నమూనా)

8	18	13	13
11	21	10	16
17	7	20	14
22	12	15	9



మొదటి బహుమతి ఒక టెలివిజన్ సెట్ లేక రిఫ్రిజిరేటరు. రెండవ బహుమతి: ఒక టేపు రికార్డరు లేక ఆటోమాటిక్ కెమెరా మూడవబహుమతి: బాబీ జపాను (250) మోడల్ డిబ్యాండ్ ఆర్ ఎరర్లు బ్రాన్విస్టర్లు. ధర: రు 250/-లో పగం ధర. త్రిరి కుటుంబమునకు కావలసిన జీవితకాలపు బహుమతి.

మీరు చెయ్యవలసినది ?

9 (తొమ్మిది) నుంచి 24 (ఇరువదినాలుగు) వరకుగల అంకెలను పై ఖాళీ గడులలో నింపుము అడ్డముగా. అలు మూలగా ఎటు కూడినా మొత్తము 66 (అరువది ఆరు) వచ్చునటు ఒక అంకెను ఒక సారి మాత్రమే ఉపయోగించి పూరించవలయును. ఎంట్రీలను సాదా కాగితము ఉపయోగించాలి.

ఆఖరి పోస్టింగ్ తేదీ 14-3-74 ఫలితం తేదీ 16-3-74

పోటీకి నిబంధనలు : (1) ప్రమోటర్ల తీర్మానము బాధ్యమైనది. తుదిబద్ధముగా న్యాయమైనది ఈ పోటీ విషయంలో ఇది ఒక ముఖ్యమైన షరతు. (2) ఎంట్రీలయొక్క ప్రకటనము అఫిషియల్ పీర్డ్ సొల్యూషన్‌తో సరిపోల్చి జాగ్రత్తగా చూడబడును. (3) నగదుగా ఏ బహుమతి ఇవ్వబడదు. ఒక కుటుంబం నుండి ఎంట్రీ మాత్రమే పంపాలి. (4) మొదటి బహుమతి: (1) అఫిషియల్ సొల్యూషన్‌తో సమానంగా పున్నదానికి ఇవ్వబడును (2) రెండవ బహుమతి: (1) పై మూడు అక్షరాలు సమానంగా వున్నదానికి ఇవ్వబడును. (3) మూడవ బహుమతి: (250) పూ అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ పదునతోనైనా. సంఖ్యతో నైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) గెలుపొందినవారు నగదు బహుమతులు పొందుటకు పోస్టేజీ. ప్యాకింగ్. రైల్వే ఫీజు చెల్లించవలయును. (8) పరితమాలు పొందుటకు 40 పైసల స్టాంపులు పంపాలి. (9) వివాదములు ఖుల్లీ కోర్టులో పరిష్కరించాలి. (10) మూడవ బహుమతి గెలుపొందినవారు కూడ బ్రాన్విస్టర్ ధరలో పగం చెల్లించాలి. మీ ఎంట్రీలు దిగువ అడ్రసుకు పంపవలయును.

LITZ AGENCIES (AJV)
Post Box No. 1267 Delhi-6

గ్రామ పంచాయతీ కార్యాలయం గుడ్లవల్లేరు
వేలం మరియు టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యాలయములో క్రింద పేర్కొనబడిన 1. 2. 3 అయిటముల వేలం వాటలు తేది 11-3-1974 వ తేదీ సోమవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి జరుపబడును. మరియు అయిటము నెం. 4 కు అదేరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు వీర్లు టెండర్లు స్వీకరించబడును మరియు పదవ టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం. 3-30 లకు హాజరయిన టెండరుదారుల సమక్షములో తెరవబడును. ఇతర వివరములు ఆఫీసు పని దినములలో తెలుసుకొనవచ్చును.

అయిటము నెం.	వివరములు	చెల్లించవలసిన దరావత్తు
1.	1974-75 సంవత్సరపు మార్కెటు ఏరియాలో వసూలు చేయుటకు హక్కు	రూ. 100/-
2.	1973-74 సంవత్సరపు కంపోస్టు వేలం పాట	రూ. 25/-
3.	1973-74 సంవత్సరపు పాత వర్తా వర్తకుల వేలంపాట.	రూ. 10/-
4.	1974-75 సంవత్సరపు రెండు రిక్షా స్టాండులకు ఎడ్లబండ్లకు వర్తకులను నమోదు చేయుట.	రూ. 60/-

(సం) పి.ఫి. నరసింహారావు B.A.
కార్యనిర్వహణాధికారి
గ్రామపంచాయతీ గుడ్లవల్లేరు.

తేదీ 20-2-74

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్
టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పనులకు సీలువేసిన టెండర్లు పి.డబ్ల్యు.డి. రిజిస్టర్డు కాంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధిచెందిన సంస్థల నుండి దిగువ పంతకముదారునిచే కోరబడుతున్నవి

పనియొక్క పేరు	సుమారు విలువ	ఎర్నెస్టు మనీ (సుమారు పని యొక్క విలువలో 2%)	టెండరు ఫారం ఖరీదు	పని పూర్తి చేయు కాలము
	రు.	రు.	రు.	
కృష్ణా జిల్లా మచిలీపట్నం వద్ద 20 Nos వర్కర్స్ క్వార్టర్లు నిర్మించుట	1 05 000/-	2 100/-	20/-	కంట్రాక్టు ఇచ్చిన తేదీ నుండి ఆరు నెలలు

1. టెండర్లు 23-3-1974 వరకు తీసుకోబడును.
2. టెండర్లు, కొత్తగూడెంలో 28-3-1974 తేదీ మధ్యాహ్నం గం 12-00లకు తెరవబడును.
3. టెండరు ఫారముల ఖరీదు చెల్లించి అందుమీదట అకౌంట్సు ఆఫీసర్. నెం. III వారి నుండి రశీదు దాఖలుచేసి. సూపరింటెండింగ్ ఇంజనీర్. (సివిల్) ది ఎస్.సి కం లిమిటెడ్. కొత్తగూడెం కాలరీస్ పోస్టువారి నుండి 23-3-1974 తేదీవరకు కార్యాలయము పనిచేయు ఏరోజు నైనా ఉదయం గం. 10-00ల నుంచి సాయంత్రం గం. 5-00ల వరకు పొందవచ్చును.
4. ఎర్నెస్టుమనీ అకౌంట్స్ ఆఫీసర్. నెం. III. కొత్తగూడెం కాలరీస్ వారి కార్యాలయము నందు నగదుగానైనా లేదా గవర్నమెంటు సెక్యూరిటీ (ఎస్ సి కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ వారిపేర ఎండార్సుచేయబడినవి) గానైనా చెల్లించాలి ఎర్నెస్టుమనీ రశీదు లేదా సెక్యూరిటీలో టెండరు ఫారముతో జతచేయాలి. మరియు టెండర్లు కలిగివున్న పేజీపేజీ కవరుపై రిఫరెన్సు నెంబరు ఇవ్వాలి. అలా కానిచో టెండరు అంగీకరించబడదు. ఎర్నెస్టుమనీ (కింద పెండింగ్ బిల్లు అడ్జస్టుమెంటు చేయవలసిందని కోరినచో అంగీకరించబడదు.
5. జనరల్ కండిషన్స్ యొక్క క్లాజ్ నెం 24 కు మరియు పైన్స్ ఏరియా మరియు డెవలప్‌మెంటు ఏరియాలకు వర్తించు కనీస వేతనచట్టం ప్రకారం రిపైజ్ రేట్లు ఇవ్వబడిన ఎపెండిక్స్ "ఎ"కు కంట్రాక్టర్లు శ్రద్ధకలిగివుండాలి. (రెండు ఏరియాలకు ఇచ్చిన రేటు సరిగా లెక్కించబడినదో, డెవలప్‌మెంటు ఏరియాలో వారికి కావలసిన రేట్లు తెలియవచ్చాలి. మరియు పైన్స్ ఏరియాలో ఎవరి దగ్గర పనిచేయుచున్నప్పుడు ఎంత అదనపు జీతము పనిచేయుచుగిలిగే తెలియవచ్చాలి)
6. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనా వాక్షికంగా లేదా పూర్తిగా అంగీకరించడం లేదా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించు అధికారం దిగువ సంతకందారుడు కలిగివున్నారు.
7. టెండరు షెడ్యూలులో జతపరచిన రిజిస్ట్రేషన్ ఫారము పూర్తిచేసి టెండరుతోపాటు ఎంపి కంట్రాక్టర్లు వారి పేరు రిజిస్టరు చేయించుకోవాలి.

జనరల్ మేనేజరు,
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.
కొత్తగూడెం కాలరీస్ పోస్టు,
ఖమ్మం జిల్లా, ఆంధ్ర

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao.

'మునిసిపాలిటీలలో అదనపు టీచర్లను నియమించాలి'
ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు | విశాఖజిల్లా జాతీయ ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

విశాఖపట్టణం ఫిబ్రవరి 24— ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు ఇటీవల రెండు రోజులపాటు విశాఖ జిల్లాలో పర్యటించి నప్పుడు ఏలు పంపబడ్డాయి. వ్యక్తులు ఆనేక విజ్ఞప్తిపత్రాలను సమర్పించారు

జిల్లా జాతీయ ఉపాధ్యాయ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్ పెద్దపాలిస్వామి ముఖ్యమంత్రిని కలిసి మునిసిపాలిటీలలో అదనపు ఉపాధ్యాయులను నియమించాలి. అన్ని స్థాయిలలో మరి ఉపాధ్యాయుల పిల్లలకు ఉచిత విద్యాసౌకర్యం కల్పించాలి హెడ్‌మాస్టర్ల సరియైన సీనియారిటీ జాబితా తయారుచేయాలన్న స్థానిక ఉపాధ్యాయుల 25 కోర్కెలను పరిశీలించవలసిందని కోరాడు

అఖిల భారత స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆంధ్ర యూనివర్సిటీశాఖ కన్వీనర్ శ్రీ ఎస్. వెంకటస్వామి, రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎ నాగేశ్వరరావు ఇరవయారలను ముఖ్యమంత్రిని కలుసుకుని. ప్రయివేట్ అనుబంధ కళాశాలలను స్వాధీనం చేసుకోవాలని. స్కాలర్ షిప్పు మొత్తాలను పెంచాలని. గుంటూరువద్ద విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయాలని. విశ్వవిద్యాలయ సంస్థలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం యివ్వాలని కోరారు

తెలుగు యువజన సమితి సమర్పించిన మరొక వినతి పత్రంలో, స్థానిక ఉద్యోగాలలో స్థానిక ప్రజలకు ప్రాధాన్యత యివ్వాలని. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలలో అనివితిని నిర్మూలించాలని. విశాఖపట్టణాన్ని కి. 2 నగరంగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు

ముఖ్యమంత్రికి రజకుల విజ్ఞప్తి

గత రెండు శతాబ్దాలుగా రజకులు "దోబీ ఖానా"గా పుపయోగించుకుంటున్న చిన వాగు లేదు ప్రాంతంలోని 15 ఎకరాల భూమిని బోస్ ప్లానింగ్ ట్రస్టు ఇప్పుడు స్వాధీనం చేసుకోవాలని తలపెట్టింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎస్. గంగాధర రెడ్డి నాయకత్వాన వందలాది రజకులు ముఖ్యమంత్రి ఇక్కడకు వచ్చినప్పుడు కలుసుకుని. ఆ భూమిని స్వాధీనం చేసుకోకుండా చూడాలని. లేక పోయినట్లయితే తాము నిరుద్యోగుల మౌతామని విజ్ఞప్తి చేశారు

రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులకు నామినేషన్‌లు
లోకసభచే సవరణ బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు సంబంధించి ప్రమోజన రహితంగా నామినేషన్‌లు వేయడం. ఎన్నికల దావాలు వేయడాన్ని నిరోధించే బిల్లును లోకసభ మొన్న ఆమోదించింది

సవరించబడిన ప్రస్తుత బిల్లు ప్రకారం అభ్యర్థులు డిపాజిట్‌లు ఎక్కువ చెల్లించడమేకాక, ఎక్కువమంది ఎం.పి ల మద్దతు కూడా అవశ్యకమవుతుంది డిపాజిట్ కింద 2500 రూపాయిలు చెల్లించి కనీసం 20 మంది ఎం. పి. ల మద్దతు పొందవలసి వుంటుంది.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ పి. జి మేవలంకర్, ఉన్నత పదవులకు అర్హత గలవారికి ప్రతి పోటీనికి హక్కు వున్నదని. ఈ బిల్లు ప్రాథమిక హక్కులకు విరుద్ధమైనదిగా పేర్కొంటూ బిల్లుపై వోటింగ్ జరగాలని కోరాడు.

బిల్లుకు అనుకూలంగా 63 వోట్లురాగా, వ్యతిరేకంగా 17 వోట్లు వచ్చాయి.

దేవయ్య మెమోరియల్ టోర్నమెంట్స్

విజయవాడ, ఫిబ్రవరి 24— పాదరి దేవయ్య మెమోరియల్ టోర్నమెంట్స్ మార్చి రెండవ తేదీ నుంచి స్థానిక లయోలా కళాశాలలో జరుగుతాయి ఈపోటీలలో అన్ని కళాశాలలు. ఉన్నత పాఠశాలలు పాల్గొనవచ్చు. అయితే. నాయం. కళాశాలల అర్హులు పాల్గొనడానికి వీలులేదు. ఈ పోటీలలో పాల్గొనే అభ్యర్థులు ప్రవేశ రుసుం ఐదు రూపాయలు దరఖాస్తులను పంపుకోవలసి వుంది

బడేపురంలో చెడుగుడు పోటీలు

కాకినాడ, ఫిబ్రవరి 24— గుంటూరు జిల్లా కాకినాడ సమీపాన వున్న బడేపురంలో వీనస్ ఆర్ యిడుర్స్ అధ్యర్యాన రాష్ట్ర స్థాయిలో బాలురకు చెడుగుడు పోటీలను వచ్చేనెల ఏడు నుంచి ఎనిమిది తేదీ వరకు పెద ఎత్తున నిర్వహించబడుతున్నాయి భోజన, వసతి సదుపాయాలను ఉచితంగా కల్పిస్తారు. ప్రతి తేదీ వచ్చే నెల ఒకటి

గుంటూరులో సాహిత్య గోష్ఠి

గుంటూరు ఫిబ్రవరి 24— స్థానిక ఇంటర్నేషనల్ క్లబ్బువారు ఇటీవల రెడ్‌క్రాస్ హాలులో ఏర్పాటు చేసిన పరుచూరి ప్రెసిడెంట్ డాక్టర్ చిందుపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ జి. లాజరస్ స్వాగతం పలికారు.

డాక్టరు బంధ్యాల జయకృష్ణ దాసాజీ పదవలో ప్రసంగిస్తూ శ్రీనాథుని రచనలలో గల వసత్కారాలను వివరించారు. శ్రీ కె రామచంద్రరావు పండితసమర్పణ చేశారు

అన్ని దేశాలతోను స్నేహ సంబంధాలు
భారతదేశ విధానమని ప్రధాని శ్రీమతి గాంధి వివరణ

రాయబేరేలీ ఫిబ్రవరి 24— ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్ భారతదేశం పర్యటించడం కు ప్రధాని శ్రీమతి గాంధి మొన్న హర్షం వెలిబుచ్చారు భారతదేశానికి అన్ని అరబ్ దేశాలతోను గట్టి స్నేహ సంబంధాలు వున్నాయని ఆమె అన్నారు.

ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్ని దేశాలతోను, ప్రత్యేకించి వర్తమాన దేశాలతో స్నేహ సంబంధాలు కలిగి వుండాలని భారతదేశం కోరుకున్నదని ప్రధాని చెప్పారు. భారతదేశపు శాంతి, స్నేహ విధానం జయప్రదమైందని రుజువైందని ఆమె అన్నారు.

వరమాన దేశాలపై వత్తిడి తీసుకురావాలని కొన్ని పెద దేశాలు చూస్తున్నాయని, అందువల్ల వర్తమాన దేశాలు సమస్యలు, అప్రమత్తతతో వుండాలని శ్రీమతి గాంధి చెప్పారు.

శ్రీశైలం ప్రాజెక్టు క్రింద ఇరిగేషన్ అవకాశాలు
దర్యాప్తుకై కాంగ్రెసు శాసనసభ్యుని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 24— తరచు రాయలసీమ ప్రాంతం దుర్భిక్షానికి గురయ్యే రాయలసీమ ప్రాంతం ప్రయోజనకరంగా శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు క్రింద ఇరిగేషన్ కుగల అవకాశాలను దర్యాప్తు జరిపించాలని కర్నూలుజిల్లా కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ ఇ అయ్యపు రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు రాయలసీమ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా సమర్పించిన వినతి పత్రంలో ఆయన ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి, పడమర కాలువలు త్రవ్వించాలని శ్రీ అయ్యపురెడ్డి సూచించారు. కనీసం 1977 నాటికి ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడానికి తగిన నిధులను కేటాయించాలనికూడా అయన కోరారు.

కర్నూలు-కడప కాలువ క్రింద ఆయకట్టును స్థిరీకరించాలని. ఇది గత ఎదేండ్ల ఎన్నికలలో కోరారు.

భీమవరం ప్రజలకు ఆహ్వానం!

మీ భీమవరమునకు కొన్ని ఏనుగులు వస్తున్నాయి రాగానే ఆ గజరాజులు శివలింగానికి జలాభిషేకం చేస్తాయి. ఆ తరువాత పూలుచల్లుతాయి, కొబ్బరికాయ కొట్టి నైవేద్యం సమర్పించి గజ గజ గంటలు మ్రోగిస్తాయి !

28-2-74 గురువారం
ఇది జరుగుతుంది ! చేరి ఉండండి !

Suvarna

"ఆంధ్ర జ్యోతి"
సచిత్ర వారపత్రిక చదవండి

Keep your spirits up...



సోలాన్ నెం.1

గ్యారంటీగా శుద్ధమైన
మాల్ట్ విస్కీ

మోహన్ మీకిన్ బ్రూయిరీస్ లిమిటెడ్ స్థాపితం 1855